ప్రజాశక్తి

మంగళవారం 19 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఆర్డీవో కార్యాలయాల

ముట్టడి విజయవంతం

ఒంగోలులో కలెక్టరేట్ వద్ద బైటాయించిన అంగన్‌వాడీలు

- కనిగిరి ఆర్డీవోను అడ్డుకున్న అంగన్‌వాడీలు
- ఒంగోలు ఆర్డీవో కార్యాలయం వద్ద పోలీసు పహారా
- ప్రకాశం భవనం వద్ద రోడ్డుపై అంగన్‌వాడీల బైఠాయింపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు ఆర్డీవో కార్యాలయాల ముట్టడి ప్రకాశం జిల్లాలో విజయవంతమైంది. మార్కాపురంలో సబ్‌కలెక్టర్ సేతుమాధవన్ కార్యాలయాన్ని అంగన్‌వాడీలు ముట్టడించారు. కనిగిరి ఆర్డీవోను అంగన్‌వాడీలు అడ్డుకొని తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఒంగోలు ఆర్డీవో కార్యాలయం వద్ద పోలీసుల పహారా ఉండటంతో అంగన్‌వాడీలు రూట్ మార్చి ప్రకాశం భవనం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులును అంగన్‌వాడీ యూనియన్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ వద్ద రోడ్డుపై బైఠాయింపు

ఆర్డీవో కార్యాలయ ముట్టడిలో భాగంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్ వరకు సాగింది. ఒంగోలు టుటౌన్, తాలూకా సిఐల ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీసులు ఒంగోలు ఆర్డీవో కార్యాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో అంగన్‌వాడీ నేతలు రూట్ మార్చి కలెక్టరేట్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమ్మెకు అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఒంగోలు నగర నాయకులు కెవి సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తమ పోరాటం ఫలితంగా అంగీకరించిన హామీలకు వెంటనే జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్లకు పెన్షన్లు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు అరికట్టాలని కోరారు. రాష్ట్రంలో ▶ 2లో

మార్కాపురంలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్‌వాడీలు

బాపట్లలో అంగన్‌వాడీల ర్యాలీ

మార్పు ఫలితాలిచ్చేనా.?

- ఇన్‌ఛార్జుల మార్పు వైసిపికి కలసి వచ్చేనా.?
- 'గడపగడపకూ మన ప్రభుత్వం' అంటూ ఎందుకు తిరిగామో.. అంటున్న వైసిపి ఇన్‌ఛార్జులు
- అయోమయంలో పార్టీ శ్రేణులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వైసిపి అధిష్టానం తాజాగా జరుపుతున్న సర్వేల్లో పలు నియోజకవర్గాల్లో జనాదరణలో వెనుకబడి ఉన్నట్లు వెల్లడవుతున్న చోట్ల ఇన్‌ఛార్జులను మారుస్తూ.. వస్తోంది. ఇప్పటివరకు ఇన్‌ఛార్జులుగా వ్యవహరించిన వారిని పూర్తిగా పక్కనపెట్టడం లేదా నియోజకవర్గాలను మార్చడం చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ అధినేత జగన్ మాటను నమ్మి గడపగడపకూ తిరిగిన వైసిపి ఇన్‌ఛార్జిలుగా ఉన్నవారు నేడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అలా అని ఇప్పుడు కొత్తగా తెచ్చిన ఇన్‌ఛార్జిల గెలుపు ఏమైనా నల్లేరుపై నడక అంటే అదేమీ లేదు.

అద్దంకి వైసిపి ఇన్‌ఛార్జిగా నిన్నటివరకు ఉన్న బాచిన కృష్ణచైతన్య దాదాపు సంవత్సర కాలంపైగా నియోజకవర్గంలో గడపగడపకూ తిరిగారు. జగన్ చెప్పిన మాటల ప్రకారం తనకే పార్టీ టిక్కెట్ వస్తుందని నమ్మారు. కానీ తీరా రెండు నెలల్లో ఎన్నికలు ఉండగా ఇప్పుడు పక్క జిల్లా నుంచి పాణెం హనిమిరెడ్డిని ఇన్‌ఛార్జిగా ప్రకటించారు. దీనికి ముందు 'నీ రాజకీయ భవిష్యత్‌ను నేను చూసుకుంటా..' అని చైతన్యకు జగన్ హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. అక్కడ కృష్ణచైతన్యకు వ్యతిరేకంగా ఉన్నవారు హనిమిరెడ్డి వైపు చేరారు. కృష్ణచైతన్య మాత్రం తన అనుయాయులతో సమావేశం జరిపి రానున్న ఎన్నికల్లో తానే పోటీ చేస్తానని ప్రకటించారు. నూతన ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి ఆదివారం అద్దంకిలో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. కానీ కృష్ణచైతన్య గ్రూపులో అత్యధికులు ఈ సమావేశానికి వెళ్లలేదు. దీంతో అద్దంకి వైసిపిలో ప్రతిష్టంభన నెలకొంది. పాత, కొత్త ఇన్‌ఛార్జీలను కలిపి ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

రేపల్లెలో వైసిపి ఇన్‌ఛార్జిగా ఉన్న మోపిదేవి వెంకటరమణను తప్పించి డాక్టర్ ఈపూరు గణేష్‌ను ఇన్‌ఛార్జిగా తెచ్చారు. మోపిదేవి రాజ్యసభ సభ్యునిగా, బాపట్ల జిల్లా వైసిపి అధ్యక్షునిగా ఉన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రేపల్లెలో అంతా తానే అయ్యి కార్యక్రమాలు చేపట్టారు. గట్టి అనుచరగణం ఉంది. రానున్న ఎన్నికల్లో తన కుమారుడిని పోటీలో నిలపాలనేది మోపిదేవి అంతరంగంగా చెబుతారు. కానీ పార్టీ అధినేత జగన్ ఇక్కడ మోపిదేవిని తప్పించి ఈపూరు గణేష్‌ను ఇన్‌ఛార్జిగా తెచ్చారు. ఇది నచ్చని రేపల్లెలోని మోపిదేవి అనుచరులు దాదాపు 150 మంది తమ పార్టీ పదవులకు రాజీనామా చేశారు. తర్వాత రెండు రోజులకు మోపిదేవి చెరుకుపల్లిలో పత్రికా సమావేశం పెట్టి అధిష్టానం మాట ప్రకారం వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే కొత్త ఇన్‌ఛార్జి గణేష్‌ది చెరుకుపల్లి అయినప్పటికీ ఇద్దరూ కలిసి సమావేశం పెట్టే పరిస్థితి లేకపోయింది. ఇక్కడ మోపిదేవి అనుచరులుగా ఉన్నవారు పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని ఏమాత్రం అంగీకరించే పరిస్థితి కనిపించడం లేదు.

వేమూరు నుంచి వైసిపి ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం మంత్రిగా ఉన్న మేరుగు నాగార్జునను వేమూరు నుంచి ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు ఇన్‌ఛార్జిగా మార్చారు. కొండపి నుంచి వరికూటి అశోక్‌బాబును వేమూరుకు ఇన్‌ఛార్జిగా ▶ 2లో

లోకేష్‌ను కలిసిన టిడిపి ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల

'యువగళం' ముగింపు సభకు తరలిరండి

8వ పేజీ ▲

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పేద, మధ్యతరగతి ప్రజలకు

'ఆరోగ్యశ్రీ'తో ఎంతో ఉపయోగం

కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్

8వ పేజీ ▲

మార్కాపురం బరిలో.. 'ఇమ్మడి కాశీనాథ్'

సీటు జనసేనకు దక్కేలా ప్రయత్నాలు

ప్రజాశక్తి-మార్కాపురం

ఇమ్మడి కాశీనాథ్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతో జనసేన పార్టీ పొత్తు కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీల అభ్యర్థులు ఎవరు ఎక్కడ నుంచి పోటీ చేస్తారనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. పొత్తు కుదిరిందని ఇరు పార్టీల నేతలు ప్రకటించిన తరువాత టిడిపి-జనసేన పార్టీల నేతలు క్షేత్ర స్థాయిలో సంయుక్తంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. టిడిపిలో మాత్రం కొంత ఆందోళన నెలకొంది. ఎవరు సీటును త్యాగం చేయాల్సి వస్తుందోననే ఆందోళనలో ఉన్నారు..!

మార్కాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఇమ్మడి కాశీనాథ్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా కాశీనాథ్ పోటీ చేశారు. అప్పటి నుంచి ఆ పార్టీ పిలుపులో భాగంగా అన్ని కార్యక్రమాలు భుజాన వేసుకున్నారు. జనంలో కాశీనాథ్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. కాశీనాథ్ ఎదిగింది తెలుగుదేశం పార్టీలోనే. ఆ పార్టీలో నేతల మధ్య సఖ్యత లేక కాశీనాథ్ తెలుగుదేశం పార్టీని వీడారు. ఆ పార్టీని వీడినా ఆ పార్టీలో ముఖ్య నేతలతో పాటు కార్యకర్తలతో నేటికీ సత్సంబంధాలను కాశీనాథ్ కొనసాగిస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసిన కాశీనాథ్ గణనీయమైన ఓటింగ్‌ను సాధించు కున్నారు. నోటు లేకుండానే ఓట్లు బాగా సంపాదించారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దగ్గర మార్కులు కొట్టేశారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఆ పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొనేందుకు కాశీనాథ్‌కు ఆహ్వానం ఉండేది. రాష్ట్ర స్థాయి నేతలతోనూ మంచి పరిచయాలు ఉన్నాయి. టిడిపి-జనసేన పొత్తు కుదరడంతో మార్కాపురం సీటు జనసేనకు దక్కేలా ఆ పార్టీలో కీలక నేత నాదెండ్ల మనోహర్ ద్వారా ప్రయత్నాలు ప్రారంభించారు. తాను ఎలాగూ గతంలో టిడిపిలో పని చేసినందున ఈ పొత్తు కలిసి వస్తుందని కాశీనాథ్ ఆశిస్తున్నారు. టిడిపి-జనసేన పొత్తులో భాగంగా రాష్ట్రంలో 40కి పైగా అంసెంబ్లీ సీట్లను జనసేనకు సీట్లు కేటాయించే అవకాశం ఉందని జనసేన నేతలు అంటున్నారు. ఉమ్మడి 13 జిల్లాల్లో ఒక్కో జిల్లాకు మూడు సీట్లకు తగ్గకుండా జనసేనకు కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మార్కాపురం నుంచి జనసేన పార్టీ ద్వారా తాను పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని, టిడిపి-జనసేన పార్టీల పొత్తు విజయానికి దారి తీస్తుందని అధిష్టానం వద్ద కాశీనాథ్ చెప్పినట్లు తెలుస్తోంది. అధిష్టానం కూడా మార్కాపురం సీటు జనసేనకు కేటాయించేలా పట్టుబట్టాలని చూస్తున్నట్లు తెలిసింది.

ముట్టడి విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

35 లక్షల మంది లబ్ధిదారులకు అంగన్‌వాడీలు సేవలందిస్తున్నారని, ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా చర్చల పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. ఈ పాటికే లబ్ధిదారులైన ప్రీ స్కూల్ పిల్లలు, గర్భిణులు.. అంగన్‌వాడీ టీచర్లకు మద్దతు తెలియజేస్తున్నా రన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుంటే ఈ సమ్మె ప్రజా ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. ఆందోళనకు సిఐటియు, యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ ప్రసంగించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు హెమిమెూ, సిహెచ్.జ్యోతి, కె.సంధ్యారాణి, పద్మ, శేషమ్మ, నిర్మల, శ్రీదేవి, కష్ణకుమారి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల అగ్రహానికి గురికావొద్దు

బాపట్ల: అంగన్వాడీల ఆగ్రహానికి గురికాకముందే ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖా ఎలిజిబెత్ మాట్లాడుతూ ఏడు రోజులుగా అంగన్వాడీలు ఉద్యమం జరుగుతున్నా.. ప్రభుత్వం నుంచి ఉలుకూపలుకూ లేదన్నారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వాలను మార్చేసే ఉద్యమ చరిత్ర ఉందని గుర్తుచేశారు. రెండు, మూడు నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో అంగన్‌వాడీల సమస్య పరిష్కారం చేయకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పాలక ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. నాలుగేళ్లుగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వివిధ రూపాల్లో వారి సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి.. పరిష్కరించాలని కోరినా పాలకుల్లో కనీస స్పందన కరువైందన్నారు. అంగన్వాడీ కేంద్రాల అద్దెలు సక్రమంగా చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటుచేసిన సమ్మె శిబిరం నుంచి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. స్పందనలో అర్జీలను ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించిన అంగన్వాడీలను కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద పోలీసులు అడ్డగించారు. దీంతో అక్కడే అంగన్వాడీలు బైఠాయించి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు బైఠాయించిన ప్రదేశానికి వచ్చిన బాపట్ల ఆర్డీవో గంథం రవీందర్‌కు అంగన్‌వాడీలు అర్జీ అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్, యూనియన్ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షులు శైలశ్రీ, సిఐటియు నాయకులు శరత్, శామ్యూల్ పాల్గొన్నారు.

అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు

భట్టిప్రోలు: మండలంలో లంక గ్రామాలతో పాటు మైలవరం గ్రామాల్లో కూడా అధికారులు తాళాలు పగలగొట్టేందుకు సోమవారం ప్రయత్నించారు. గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున కేంద్రాల వద్దకు చేరుకొని అధికారులను అడ్డుకున్నారు. 'అంగన్‌వాడీలు వేతనాలు పెంచాలని ధర్నా చేస్తుంటే.. మీరు తాళాలు పగలగొడితే ఎలా.? ముందు వారి సమస్యలు పరిష్కరించండి' అంటూ అధికారులను అడ్డుకున్నారు. కేంద్రాలలో ఉన్న సరుకును పంచి వెళతామని చెప్పినప్పటికీ.. మహిళలు మాట్లాడుతూ ఏమీ అవసరం లేదని, వాళ్ల ధర్నాకి వెళ్లక ముందే మాకు సరుకులు ఇచ్చి వెళ్లారని చెప్పారు. ఐలవరం గ్రామంలో కోడ్ నెంబర్ 95, 96 సెంటర్ల తాళాలను అధికారులు పగలగొట్టేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులు అడ్డుకోవడంతో చేసేదేం లేక వెనుదిరిగారు.

మీరెందుకు స్పందించడం లేదు.?

ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్లు సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్ సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టయినా సరే వెళ్లి వాటిని ప్రారంభించాలని ఉన్నతాధి కారుల నుంచి ఆదేశాలు వస్తున్నాయని, దానికి మీరు ఎందుకు స్పందించడం లేదంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కేంద్రాలకు వెళితే గ్రామస్తులు వచ్చి అడ్డుకుంటున్నారని సిబ్బంది తెలిపారు. ఎంపిడిఒ మాట్లాడుతూ తాళాలు పగలగొట్టేందుకు ప్రయత్నం అయినా చేయాలని, అక్కడ జరిగిన సంఘటనల ఫొటోలు, వీడియోలు తమకు పంపించాలని సూచించారు.

'మార్పు' ఫలితాలిచ్చేనా.?

(మొదటిపేజీ తరువాయి)

నియమించారు. అశోక్‌బాబు వేమూరుకు పూర్తిగా కొత్త. స్థానిక వైసిపి నేతలతో కలిసి ఎన్నికలు ప్రచారంలో పాల్గొనాల్సి ఉంది. అక్కడి పార్టీ క్యాడర్ ఎంతమేరకు సహకరిస్తుందో చూడాల్సి ఉంది. రాష్ట్రస్థాయిలో గడపగడప కార్యక్రమం అమలులో ప్రథమస్థానంలో ఉన్న పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబును తప్పించి చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను పర్చూరు ఇన్‌ఛార్జిగా జనవరిలో నియమించారు. అప్పటి నుంచి పర్చూరులో దొంగ ఓట్లను తొలగించడం ద్వారా వైసిపి అభ్యర్థి గెలుపు సుగమం అవుతుందని భావిస్తున్న ఆమంచి ఈ అంశంపైనే దృష్టి పెట్టారు. ఇప్పుడు పర్చూరు నుంచి ఆయన్ను తప్పించి కొత్త వారిని ఇన్‌ఛార్జిగా తెస్తారని చెబుతున్నారు.

చీరాల నుంచి వైసిపి అభ్యర్థిగా కరణం వెంకటేష్ పేరు వినిపిస్తుండగా.. ఇప్పుడు నూతన సర్వేల ప్రకారం మార్పు ఉంటుందని చెబుతున్నారు. మోపిదేవి చీరాల వస్తారని, పర్చూరు బాలినేని లేదా కరణం పోటీలో ఉంటారన్న ప్రచారం జరుగుతోంది. బాపట్ల నుంచి కోన రఘుపతి పేరు ఖరారయింది. కానీ ఇక్కడ రెడ్డి సామాజికవర్గం వారికి టిక్కెట్ ఇవ్వాలన్న దిశగా కొందరు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి పలు కారణాలతో పాత, కొత్త వైసిపి ఇన్‌చార్జిలుగా ఉన్నవారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అందరూ కలసికట్టుగా పార్టీ అధిష్టానం సూచించిన వారి కోసం పనిచేసే పరిస్థితులు లేకుండా పోయాయి. ఇప్పటివరకు ఎక్కే గడప దిగే గడప అన్నట్లుగా తమ నియోజకవర్గాల్లో తిరిగిన నేతలు.. ఎందుకు తిరిగామో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు.

ఆలయ ఆదాయం రూ.2.45 లక్షలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

అన్నదాన పథకం నిర్వహణకు విరాళం అందజేస్తున్న దాతలు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.2,45,347 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గణపం రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.68,610, లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.22,760, స్వామివారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు తాతలు ఇచ్చిన విరాళం రూ.1,03,845, ఆలయ మహా ప్రాకారం నిర్మాణానికి దాతలు ఇచ్చిన విరాళం రూ.39,116, ఇతర విరాళాలు రూ.11,016 వచ్చినట్లు చెప్పారు. ఇందులో శాశ్వత అన్నదాన పథకం నిర్వహణ కోసం పీసీ పల్లి మండలం, చిన్న వరిమడుగు గ్రామానికి చెందిన వీరపనేని చిన్న నరసింహ, ధనలక్ష్మి దంపతులు రూ.47,001 విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

CHANGE OF NAME

I, **ESWARAMMA** is legally wedded of No:**14642544K,** Rank: **HAV,** Name **BATHULA RAJA SEKHARU,** Residing at DARGA Village, Cumbum Mandal, Prakasam District - 523334, Andhra Pradesh, Have changed my name from **ESWARAMMA** to **BATHULA ESWARAMMA** vide affidavit sworn before public notary dated 16-12-2023

IN THE COURT OF THE HON'BLE III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 630 of 2019

Between:
Mohammed Abdul Basith,
S/o. Late Abdul Razzak,
A/a. 50 years,Occ:Business,
R/o. 5-6-265/266, Aghapura,
Hderabad, Telangana state.
...Plaintiff

AND

Mitta Sanjeeva Reddy
...Defendant

To,
Mitta Sanjeeva Reddy S/o.Late Bala Koti Reddy, A/a.42years,Occ:Business, R/o.H.No.1-154,Papyi Pally, Besthavari Peta, Prakasham Dist., Presently Residing at: 5-6-335, &,5-6-336/1, Aghapuras Road, Nampally, Hyderabad, Telanaga State.
...Defendant

the above named plaintiff filed the above suit for Mandatory Injunction with relief of perpetual injunction and the above named defendant is avoiding the service of summons are such the Hon'ble court ordered for paper publication and the date is posted to 29/12/2023 at 10.30 am as such the defendant may appear either in person or through pleader otherwise the matter will be decide according to law.

M/S. MIRZA SULEMAN BAIG
ADVOCATE AND ASSOCIATES
#No. 12, 3rd FLOOR , Sanali Mall,
Opp: Chermas & Grammer School,
ABIDS, HYDERABAD.
CELL: 9440732060

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

GWOP No. 37/2023

బిట్వీన్
కుర్రా సుబ్బారావు ...పిటిషనర్
వర్సెస్
నిల్ .... రెస్పాండెంట్స్

పై నెంబరు కేసులో పిటిషనర్, తన మైనర్ మనుమడు అయిన కుర్రా వీర వసంతరావు తండ్రి లేట్ వెంకటేశ్వరరావు అను అతని పేరున గల షెడ్యూల్ ఆస్టిని మైనర్ లాభాపేక్ష, కోరుచూ విక్రయించుటకు పై కోర్టు నందు పర్మిషన్ యిప్పించ వలసినదిగా పిటీషను దాఖలు చేయగా, సదరు పిటిషను తేది. 04-01-2024కు వాయిదా ఉన్నది. అందుపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల, శ్రీ కోర్టు వారి ఎదుట తేది 04-01-2024న ఉదయం 10.00 గంటలకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ, హాజరై తమ అభ్యంతరములు తెలియపరచుకోవలసినది. లేని యెడలమీ పరోక్షమున తీర్మానించబడునని యావన్మందికి తెలియ జేయడమైనది.

షెడ్యూలు

మార్కాపురం జిల్లా రిజిస్ట్రేషన్ - దర్శి సబ్ రిజిస్ట్రేషన్- అద్దంకి మండలం - కొటికలపూడి గ్రామా పంచాయతీ - కొటికలపూడి గ్రామ సర్వే నెంబరు. 53 /1 లోని య 0.98 సెంట్ల మెట్ట భూమికి హద్దులు

తూర్పు : పార్శం రామారావు, పార్శం శ్రీనివాసరావు గార్ల భూమి, **పడమర :** కుర్రా వెంకట శ్రీనివాసరావు గారి భూమి, **ఉత్తరం:** డొంక
దక్షిణం : నారిపెద్ది సింగయ్య గారి భూమి

ఒంగోలు
తేది 15-12-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
సయింపు వెంకట మల్లిఖార్జునరావు
పి. బ్రహ్మయ్య
ఏ.రవి కుమార్
టీ. సుకన్యా దేవి
సయింపు ప్రదీప్ చంద్ర చౌదరి
న్యాయవాదులు, గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్టుఎదురు, ఒంగోలు,
సెల్ నెం.**9848240802**

పిడిసిసిబి సిఇఒగా కోటిరెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సిఇఒగా ఈ కోటిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు బ్యాంకు సిఇఒగా ఉన్న వై ప్రకాష్ ప్రస్తుతం డిజిఎంగా విధులు కొనసాగిస్తున్నారు. పిడిసిసి బ్యాంకు సిఇఒ స్వస్థలం గుంటూరు. కోటిరెడ్డి బిఎస్సి (అగ్రికల్చర్) బాపట్లలో, ఎంఎస్‌సి హైదరాబాదులో చదివారు. బ్యాంకింగ్ రంగంలో 36 సంవత్సరాల అనుభవం ఉంది. ఆంధ్ర బ్యాంకులో ఉద్యోగం ప్రారంభించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజిఎంగా ఇటీవల పదవీ విరమణ పొందారు. ఆప్కాబ్ కామన్ సెలెక్షన్ ప్రాసెస్ ద్వారా ఫిట్ అండ్ ప్రాపర్ విధానంలో సిఇఒగా నియమితుల య్యారు. పిడిసిసి బ్యాంకు సిఇఒగా బాధ్యతలు స్వీకరించిన ఈ కోటిరెడ్డిని బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సిఇఒ కోటిరెడ్డిని సత్కరిస్తున్న పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి
మంగళవారం 19 డిసెంబర్ 2023

డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి సన్మానిస్తున్న షేక్ నౌషాద్

వైసీపీ మైనారిటీ విభాగం సెక్రటరీగా నౌషాద్

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం జాయింట్ సెక్రెటరీగా శింగరాయకొండ కు చెందిన షేక్ నౌషాద్ భాష నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి నిసన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి శీలం రాము, మాజీ సర్పంచ్ చుక్కా కిరణ్ కుమార్, చొప్పర వెంకన్న, షేక్ అల్లావుద్దీన్, అల్లా బక్షు, అల్లా, కొక్కిలిగడ్డ హనుమంతరావు,వెంకట్రావు మాబాషా, చొప్పరా శివకుమార్, ప్రవీణ్, పాకల రాముడు, షేక్ సుల్తాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీలలో చీమకుర్తి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చీమకుర్తి

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో చీమకుర్తికి చెందిన సిరివేరు భార్గవ, ఏల్చూరి కుశ్వంత్ కుమార్ సిల్వర్ మెడల్స్ సాధించారు. విజయనగరంలోని డిఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 సబ్ జూనియర్ఈపి టీం విభాగంలో ఫెన్సింగ్ గేమ్‌లో సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సంధర్భంగా టీమ్ కోచ్ డి రాజు మాట్లాడుతూ తమ విద్యార్థులు మెడల్ సాధించినందుకు ఆనందంగా ఉందన్నారు. జాతీయ స్ధాయిలో మెడల్స్ సాధించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వి శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

టిడిపి ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని 21వ బూత్ కన్వీనర్ షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను నమోదు చేశారు. ఈ సంధర్భంగా పట్టణ అధ్యక్షులు మస్తాన్‌వలి మాట్లాడుతూ మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మానిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి ఒక్కరికి ఏటా రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెలా రూ. 1500, అన్నదాతలకు ఏటా రూ.20 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన, దీపం పథకం ద్వారా ఏటా మూడు సిలిండర్లను ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతా వెంకట్రావు గౌడ్, యూనిట్ ఇంచార్జ్ షేక్ రఫీ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల అధికారుల ఆకస్మిక దాడులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో సోమవారం తూనికల కొలతల అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మార్కాపురం, పొదిలి తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్‌ల అధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. మార్కాపురం ఇన్‌స్పెక్టర్ రియాజ్ అహమద్ మాట్లాడుతూ బియ్యం బస్తాల్లో ఉండాల్సిన బరువు కంటే తక్కువగా బియ్యం వ్యాపారులు ఇస్తున్నారని ఫిర్యాదు రావడంతో తనిఖీలు ప్రారంభించినట్లు తెలిపారు. నాలుగు దుకాణాలపై దాడులు నిర్వహించి అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. ఆయన వెంట పొదిలి ఇన్‌స్పెక్టర్ మోషిన్, సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరులో భర్త ఘాతుకం..

భార్య గొంతు కోసి హత్య

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరులో దారుణం చోటుచేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త నివాసం ఉంటున్న ఇంటిలోనే భార్యను గొంతు కోసి హతమార్చిన ఘటన జిల్లాలో సంచలనం కలిగించింది. నెల్లూరు జిల్లా, కావలి మండలం, పెదపట్టపుపాలెంకు చెందిన పామంచి బాబు, సంతోషమ్మ జీవన ఉంటూ కొన్ని నెలల క్రితం టంగుటూరులోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో అద్దెకు గహాన్ని తీసుకొని నివాసం ఉంటున్నారు. సంతోషమ్మ టంగుటూరు సమీపంలోని ఓ రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేస్తుంది. అయితే పామంచి బాబు భార్య సంతోషమ్మ ను నిత్యం అనుమానిస్తూ ఉండేవాడిని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం భార్యాభర్తల మధ్య జరిగిన వివాదంలో బాబుకత్తి తీసుకుని భార్య సంతోషమ్మ పై దాడి చేశాడు. కత్తితో గొంతు కోయడంతో పాటు శరీరంపై కత్తిపోట్లు

మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ

పొడవడంతో మరణించిన సంతోషమ్మ ను ఇంటి లోని స్నానపు గదిలో పడవేసి అక్కడనుండి పరారయ్యాడు. వీరికి ఇరువురు సంతానం ఉన్నారు. సమాచారం అందుకున్న సింగరాయ కొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్ఐ సిబ్బందితో కలిసి వెస్ట్ కాలనీకి వెళ్లి సంతోషమ్మ నివాసం ఉంటున్న గహం వద్దకు వెళ్లి హత్య జరిగిన తీరును పరిశీలించారు. సంతోషమ్మ భౌతిక కాయాన్ని పరిశీలించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం సంతోషమ్మ మతదేహాన్ని ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ భాషా సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిలిండర్ పేలి ముగ్గురికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని పొందూరు గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ముగ్గురికి గాయాలు కాగా వారిలో ఒకరి పరిస్థితి తీవ్ర విషయంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సోమవారం పొందూరు అంబేద్కర్ నగర్ లో నివాసం ఉంటున్న గొర్రెముచ్చు ఈశ్వరమ్మ ఇంటిలోని గ్యాస్ సిలిండర్ మరమ్మత్తులకు గురవడంతో గ్రామంలో అటుగా వచ్చిన గ్యాస్ సిలిండర్ మెకానిక్ ను పిలిపించి సిలిండర్ రిపేర్ చేస్తున్నారు. రిపేరు సమయంలో గ్యాస్ మూతను తొలగించిన మెకానిక్ ఈ విషయాన్ని గమనించకుండా ఈశ్వరమ్మ చేత గ్యాస్ సిలిండర్ ను ఆన్ చేయించడంతో గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ఘటనలో ఈశ్వరమ్మ తలపై భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. మెకానిక్ తో పాటు ఈశ్వరమ్మ భర్తకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు ఘటనకు ఇంటిలోని సామాను వంట సామాగ్రి అంతా చెల్లా చెదురుగా పడటంతో పాటు గోడలకు సైతం నెర్రెలిచ్చాయి. నివాసం రేకులు కూడా పగిలి పోయినట్లు స్థానికులు పేర్కొన్నారు. గాయపడిన మెకానిక్ తో పాటు ఈశ్వరమ్మ, భర్తను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తున్నారు. ఈశ్వరమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. సంఘటనా స్థలాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జయరావు పొందూరు చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తంగుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాబ్జీ ఆశయాలు కొనసాగిస్తాం..

ప్రజాశక్తి-చీమకుర్తి

సాబ్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అకాల మృతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఉద్యమాలకు తీరని లోటని, ఆయన ఆశయాలు కొనసాగించ డమే ఆయనకు నిజమైన నివాళని యూటిఎఫ్, జెవివి, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. సోమ వారం సాయంత్రం స్ధానిక దాచూరిరామిరెడ్డి భవనంలో షేక్ సాబ్జీ సంతాప సభ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ షాబ్జీ మృతితో ఉద్యమ వాణి మూగ బోయిందన్నారు. ఆయన ఉద్య మాలలో చురుకైన పాత్ర పోషిం చారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల సాధనకై కృషి చేశారన్నారు. సాబ్జీ ఆశయాలతో అందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో యూటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కెఅక్బర్, చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చల్లా శ్రీను, సోమా శ్రీను, పీరుసాహెబ్ పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-శింగరాయకొండ

సైన్స్ పరికరాల గురించి వివరిస్తున్న విద్యార్థినులు

శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమ వారం నాడు మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను మండల విద్యాశాఖ అధికారి-2 ఆవుల శ్రీనివాసరావు ప్రారంభించారు. విద్యార్థినిలు సైన్సు పరికరాలను తయారుచేసి ప్రదర్శనలో విద్యార్థులకు సూచించారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. వ్యక్తిగత ప్రాజెక్టు విభాగంలో బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్.కె హంషీరా కే లీలా మణికంఠ గ్రూప్ ప్రాజెక్టు విభాగంలో ఊళ్ల పాలెం హై స్కూలు విద్యార్థులు ఏ అక్షయ పి తేజర్మయి జిల్లాస్థాయి లోకి కలికివాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అఖిల్ గ్రేస్ వైష్ణవి ఎంపికయ్యారని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జై మాధవి తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండపి

చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపి మండలంలోని కట్టుబడిపాలెం చోటు చేసుకుంది. కొండపి ఎస్ఐ వై.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన మన్నం కృష్ణారావు(46) ఆదివారం పశువుల మేపుకోవడానికి పొలానికి వెళ్లడం జరిగింది. సాయంత్రం తిరిగి వచ్చే క్రమంలో గ్రామానికి సమీపంలో ఉన్న చెరువులో పశువులను నీరు త్రాగించేందుకు తోలుకొని వెళ్లడం జరిగింది. వాటిని చెరువులో నుంచి భయటికి తోలుకొని వచ్చే క్రమంలో కాలిచారి చెరువులో ఉన్న గొయ్యిలో పడడం జరిగింది. పశువులు ఇంటికి వెళ్లడం జరిగింది కాని భర్త కృష్ణారావు ఇంటికి రాకపోయేసరికి తమ భంధువులకు సమాచారం అందించడం జరిగింది. వారు గ్రామంలో పొలాలలో వెతుకులాడుచుండగా ఒక పశువుల కాపారి చెరువు వైపు వెళ్లడం తను గమనించానని చెప్పడంతో అందరు చెరువులో గాలించగా చనిపోయి ఉన్న కృష్ణారావు మృత దేహం భయటపడింది. మృతిని సోదరుడు మన్నం బాలకోటయ్య సోమవారంనాడు పోలీసు స్టేషన్‌కు వచ్చి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచానామం నిర్వహించి మృత దేహాన్ని పోస్టు మార్టం పంపి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని బీసీ హాస్టల్ వార్డెన్‌పై అసభ్యకరంగా ఫోన్ ద్వారా ప్రవర్తించి ఆతనిని ఇబ్బంది పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకట రాజేష్ సోమవారం తెలిపారు. ఆదివారం వార్డెన్‌కు ఫోన్ చేసి అసభ్యకరంగా మాట్లాడి తిట్టినట్లు వార్డెన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కుటుంబ కలహాలతో పుట్టింటికి వెళ్లిన భార్య తిరిగి రాలేదని మనస్తాపం చెందిన యువకుడు మద్యం మత్తులో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని వలపర్ల గ్రామంలో చోటుచేసుకుంది. మా ర్టూరు ఎస్సై ముసలం శ్రీనివాసరావు కథనం ప్రకారం.. వలపర్ల గ్రామానికి చెందిన పూరిమెట్ల లక్ష్మణ్ (34) బార్బర్ షాప్ స్థానికంగా బార్బర్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఐదు సంవత్సరాల క్రితం పొదిలి సమీపంలోని అన్నవరం గ్రామానికి చెందిన హైమవతిని వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో గత కొద్ది సంవత్సరాలుగా లక్ష్మణ్ మద్యానికి బానిసై భార్యను చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. భర్త పెట్టే చిత్రహింసలు భరించలేక రెండు నెలల క్రితం భార్య తన ఇద్దరు పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన లక్ష్మణ్ తన ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కరెంట్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

సిలిండర్ పేలి వ్యాపించిన మంటలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలోని గుండమాల గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం అయినట్లు స్థానిక సర్పంచ్ కారానిజరావు తెలియజేశారు. పల్నాటి మస్తాన్ ఇల్లు మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలాన్ని చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ లోపలే పెద్దఎత్తున మంటలు చెలరేగి గ్యాస్ సిలిండర్ పేలిపోయింది. 100 అడుగుల దూరంలో గ్యాస్ సిలిండర్ పడినట్లు స్థానికులు తెలిపారు. దీనివల్ల సుమారుగా 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

బ్యానర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి రంజిత్ బాషా

వ్యాధుల నివారణకు చర్యలు

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజలకు దోమలు, ఇతర కీటకాల కాటుతో చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో చికెన్ గున్య, డెంగ్యూ వ్యాధి నివారణకు సంబంధించిన బ్యానర్లు, కర పత్రాలను ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎస్పీ వకుల్ జిందాల్, డిఎం అండ్ హెచ్ఓ ఎస్ విజయమ్మతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. గ్రామాల్లో జ్వరాల సర్వే చేసి జ్వర పీడితుల రక్తనమూలు సేకరించి వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో డిఐఓ టి వెంకటేశ్వర్లు, వైద్య విధాన పరిషత్తు కోఆర్డినేటర్, జిల్లా మలేరియా అధికారి వై రాజకుమార్, హెల్త్ సూపర్వైజర్ జె రాంబాబు, సబ్ యూనిట్ అధికారి ఎండి షకిల్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, శ్రీనివాసరావు

గ్రూప్-2 పరీక్షలపై సదస్సు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 ఉద్యోగ ప్రకటనలను పురస్కరించుకొని అభ్యర్థులకు ఈనెల 20న తెనాలి ఎన్జీఓ హోంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వి సురేష్ కుమార్, ఎం శ్రీనివాసరావు తెలిపారు. గ్రూప్2 పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు పరీక్షలు ఎలా ఉంటాయి? ఏఏ సబ్జెక్టులు ఉంటాయి, ఎలా వ్రాయాలనే అంశాలను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వివరిస్తారని తెలిపారు. అబ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమయ్యే సదస్సు అనంతరం 120పేజీల సిలబస్ పుస్తకాన్ని ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు.

ఉచితంగా ఎముకల సాంద్రత పరీక్షలు

ప్రజాశక్తి -చీరాల

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కృష్ణచైతన్య

ఎముకల బలానికి సంబంధించిన కాల్షియంతో కూడిన ఆహార పదార్థాన్ని తీసుకోవాలని డాక్టర్ కృష్ణచైతన్య చౌదరి అన్నారు. ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాలని అన్నారు. అన్ని రకాల ఎముకల ఆపరేషన్లకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో పల్స్ ఫార్మా సహకారంతో 90మందికి ఎముకల సాంద్రత పరీక్షలు ఉచితంగా సోమవారం నిర్వహించారు. బిఎండి పరీక్ష చేశారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ పర్మినెంట్ డాక్టర్ల బృందంతో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నవీన్ కుమార్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ చైతన్య చౌదరి, జనరల్ సర్జన్ డాక్టర్ శ్యాం బాబు, ఈఎన్‌టి, నెఫ్రాలజీ, యురాలజీ వైద్య సేవలు, అన్ని రకాల ఆపరేషన్లను ఆరోగ్యశ్రీ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. చీరాల పరిసర ప్రాంత ప్రజలు వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే..

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య

అంగన్‌వాడీలకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్న గంగయ్య

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

అంగన్వాడి నిరవధిక సమ్మె సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ గంగయ్య సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. 2019 ముందు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో తెలంగాణ కంటే అంగన్వాడీ కార్యకర్తలకు అదనంగా వేతనం ఇస్తామని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగమణి, వెంకటరమణ, సునంద, రజిని, గంగా పాల్గొన్నారు.

రేపల్లె : ఆర్డీఓ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ సోమవారం ధర్నా నిర్వహించారు. ఆర్డీఓ హేలా షారోన్‌కు వినతి పత్రం అందించారు. పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రేఖ ఎలిజిబేత్ మట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ నమ్మించి అధికారానికి వచ్చిన తర్వాత మహిళలైన తమపై ఉక్కుపాదం మోపడం మంచిపద్ధతి కాదని అన్నారు. ఇప్పుడు తమ సమస్యలు పరిష్కారం చేయకపోతే తమకు ఛాన్స్ వస్తుందని, అప్పుడు జగనన్నను ఇంటికి పంపుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో లక్ష మంది మహిళలు ఆందోళన చేస్తుంటే జిల్లాలో అని డిపార్ట్మెంట్స్‌లో అధికారులని అంగన్వాడి కేంద్రాలు మీదకి పంపుతున్నారని అన్నారు. తాము అడిగేది పని చేసేధానికి వేతనం, ఉద్యగ తర్వాత పెంక్షన్, రాష్ట్రంలో ప్రజలు అందరితో పాటు తమకు సంక్షేమ పథకాలు అమలు చేయమంటే ప్రభుత్వానికి చేతులు రావటంలేదని అన్నారు. తాళాలు పగులగొట్టడం ఆపకపోతే రెండు నెలల తర్వాత తామేంటో చూపిస్తామని అన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడి మహిళలు చేస్తున్న పోరాటానికి సీఐటీయూ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. అంగన్వాడిల వేతనం పెంచకపోతే సమ్మె విరమించేది లేదని, బెదిరింపులకు భయపడేదిలేదని హెచ్చరించారు. తమ డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల పరిధిలోని అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. ధర్నాకు ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి చిష్టి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వి వెంకట్రామయ్య, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి ధర్మరాజు, చేనేతకార్మిక సంఘం ఎం సత్యనారయణ, వ్యవసాయ కార్మిక సంఘం బి సుబ్బారావు, ఆదర్శ వేదిక కన్వీనర్ వె కిషోర్, విద్యార్థి, యవజన సంఘం కెవి లక్ష్మణరావు, సీఐటీయూ జిల్లా నాయకులు జి సుధాకర్, సీఐటీయూ నాయకులు కె రమేష్, కె అశ్విరాధం, అంగన్వాడి యూనియన్ నాయకులు కె వాణి, వై మేరీమణి, కామేశ్వరీ, ఎన్ కృష్ణకుమారి పాల్గొన్నారు.

చీరాల : స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట అంగనవాడి కార్యకర్తలు సోమవారం ధర్నా చేశారు. అంగన్‌వాడీల సమ్మె సోమవారానికి 7వ రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించాలని అంగనవాడి కార్యకర్తలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, ఎన్ బాబురావు ఆరోపించారు. చర్చల పేరుతో పదేపదే పిలిచి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వానికి ఐదేళ్లు గడుస్తున్న గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో తాళాలు పగలగొట్టించడం సిగ్గుమాలిన చర్యని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ జయరాజ్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కారంచేడు : సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సమ్మె ఏడవ రోజుకు చేరింది. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. సమ్మెకు టిడిపి నేతలు, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు యార్లగడ్డ అక్కయ్య చౌదరి మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు సిఎం జగన్ వైఖరే కారణమని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, అవసరమైన చోట నూతన భవనాలు నిర్మించారని అన్నారు. జగన్ పాదయాత్రలో అబద్ధపు హామీలు ఇచ్చి అంగన్వాడీ వర్కర్లను మోసం చేశారని అన్నారు. సెంటర్ల తాళాలు పగలకొట్టి అధికారులు రౌడీల్లాగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. సిఐటియు నాయకులు పి కొండయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కంటే అధిక జీతాలు ఇస్తామన్న సిఎం హామీ నిలబెట్టుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కంభంపాటి నరేంద్ర, యార్లగడ్డ సాయి కృష్ణ, పాతూరి శివరాం, అంగన్‌వాడీ నాయకులు పి అనిత, రాణి పాల్గొన్నారు.

చిన్నగంజాం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చెవుల్లో పూలు పెట్టుకొని సోమవారం నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు జి ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో హైమావతి, సుజాత, రమణమ్మ పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన దీక్షలు ఏడో రోజు కొనసాగించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏడు రోజులుగా సమ్మెలో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోగా బెదిరింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఎన్ని రోజులైనా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదని నినదించారు. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. డిమాండ్స్ పరిష్కరించకపోతే 19న స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పు ఉద్యమాన్ని చేస్తామని, ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, ప్రాజెక్టు సహాయ కార్యదర్శి బి సరళ, ఉపాధ్యక్షులు లక్ష్మి కుమారి, అనురాధ, దేవమణి, శ్రీదేవి, జ్యోతి, సంధ్య, రత్నకుమారి, సుజాత, చెంచులక్ష్మి, పరమగీతం, ఉదయశ్రీ పాల్గొన్నారు.

చీరాల ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

పంగులూరు : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఆందోళన సోమవారానికి 7వ రోజుకు చేరుకుంది. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. అంగన్వాడీలను పట్టించుకోకుండా ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుందని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు సోమవారం ధర్నా నిర్వహించారు. గత వారం రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. రోజువారీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ హెల్పర్స్, కార్యకర్తలు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సిఎం వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పర్చూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని సిఐటియు నాయకులు బి చినదాసు అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, ఎం డేవిడ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపల్లె ఆర్‌డిఓకు వినతి పత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి నేత అక్కయ్యచౌదరి మద్దతు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలి

◆తహశీల్దారుకు న్యాయవాదుల వినతి ◆కోర్టు వద్ద నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన రాష్ట్ర ల్యాండ్ టైటిలింగ్ చట్టం తక్షణమే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలా కృష్ణ డిమాండ్ చేశారు. తహసిల్దారుకు వినతిపత్రం సోమవారం అందజేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి న్యాయవాదులు నల్లకోట్లు ధరించి లాండ్ టైటిల్ చట్టానికి నిరసనగా ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా లీలా కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-27/2023 రద్దు చేయాలని అన్నారు. ఈ యాక్ట్ రద్దు చేసే వరకు ఈనెల 22నుండి న్యాయవాదులు వివిధ రూపాల్లో నిరసన పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ యాక్టు వల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తామని అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్, పాత బస్టాండ్ ప్రాంతాల్లో మానవహారాలను ఏర్పాటు చేశారు. ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై నిరసన నినాదాలు చేశారు. ప్రజలకు జరిగే నష్టాన్ని తెలియజేస్తూ ప్రదర్శన చేశారు. అనంతరం ప్రదర్శనగా వెళ్ళి తహసిల్దారు చిన్నం సుధారాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నంబూరు నరసింహారావు, పులిపాక రఘురామ్, దద్దుకూరి భాస్కర్, శ్రీరామమూర్తి, రామినేని వెంకటేశ్వర్లు, నల్లమోతు సుబ్బారావు, నందనవనం ప్రసాదరావు, విన్నకోట సత్య ప్రసాద్, జడ్ భాషా, చలపతిరావు, ఇమ్మడిశెట్టి బాలకృష్ణ, బిల్లా కమలకుమార్, బండి రామ్మూర్తి, సిహెచ్ ఆంజనేయులు, కె రవిబాబు, స్టాలిన్ కుమార్, సతీష్ రాజా, కొర్నేల్, లక్ష్మీనారాయణ, ఫిలిప్, ప్రేమ్ చంద్, వీసా తులసి, లేళ్ళ శ్రీనివాసరావు, మన్సూర్, డి కిషోర్ బాబు, మహిళా న్యాయవాదులు జిఎస్ నాగమోహిని, నాగలక్ష్మి, ఆకాంక్ష దివ్య పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న న్యాయవాదులు

సమస్యల పరిష్కారం కోసం..

కదం తొక్కిన అంగన్‌వాడీలు

- మార్కాపురంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం
- కనిగిరిలో ఆర్‌డిఒ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-మార్కాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కదం తొక్కారు. సోమవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీల ఆందోళనతో సబ్ కలెక్టర్ కార్యాలయం అట్టుడికింది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతూ సమ్మె చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల విషయంలో సానుకూలంగా స్పందించకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు బ్యాంకును బద్దలు కొడతామని హెచ్చరించారు. తొలుత సెవెన్ హిల్స్ సెంటర్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అంగన్‌వాడీలకు సిఐటియు, ఎఐటియుసి కార్మిక సంఘాలు మద్దతుగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో అంగన్‌వాడీలకు తెలంగాణా ప్రభుత్వం కంటే రూ. వెయ్యి ఎక్కువగా ఇస్తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ అమలు చేయకపోగా... నిర్బంధాన్ని కొనసాగించడం సరికాదన్నారు. గత 30 సంవత్సరాలకు పైగా సేవలందించిన అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ తర్వాత రూ. 3 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా గ్రాడ్యుటీ ఇవ్వాలని కోరారు.

కనిగిరి ఆర్‌డిఒ కార్యాలయ ముట్టడిలో అంగన్‌వాడీలు

ప్రభుత్వం ఇస్తున్న సరుకులతో పిల్లలకు భోజనం పెడుతున్నా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో పాల్గొన్న వారిని తొలగించి వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పిస్తామని బెదిరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫి, జిల్లా ఉపాధ్యక్షురాలు పి.కల్పన,ఎ. ఆవులయ్య, పి.రూబెన్, ఎఐటియుసి జిల్లా నాయకులు అందే నాసరయ్య, షేక్ ఖాశిం, రేణుక, భాగ్యం, వెంకటరత్నం, మల్లేశ్వరి, వై.సుబ్బమ్మ , లక్ష్మి, రమా, ప్రభావతి, సుభాషిణి, రాజకుమారి పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయం ముట్టడి..

కనిగిరి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే వైసిపి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. అంగనాడీల సమ్మెలో భాగంగా కనిగిరి, వెలిగండ్ల, పొదిలి, దర్శి, కొండపి అంగన్‌ఆడీల ప్రాజెక్టుల పరిధిలోని అంగనాడీలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీల ర్యాలీతో వీధులు ఎరుపుమయంగా మారాయి. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆర్‌డిఒ జాన్ ఇర్విన్‌కు వినతి పత్రాన్ని అందజేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం, కేంద్రాలను ఇతరులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేకుంటే ఉద్యమం తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రఫీయా, సుజాత, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, జెవివి నాయకుడు వి.మాలకొండా రెడ్డి, యుటిఎఫ్ నాయకుడు అబ్దుల్ అలీ, సిఐటియు జిల్లా నాయకులు పిసి. కేశవరావు, మాల్యాద్రి, ఆర్.మాలకొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్, ఖాదరవలి, ఐద్వా నాయకులు బషీరా, ప్రసన్న, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు అచ్చమాంబ, శోభ, రజిని, రాజ్యలక్ష్మి, మనో రంజిత, సీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : ఐద్వా

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా కనిగిరిలోని గాంధీ విగ్రహం వద్ద ఐద్వా కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమం న్యాయ సమ్మతమైందని, వారి ఉద్యమానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సంపూర్ణ మద్దతిస్తున్నదన్నారు. అంగన్ వాడీలు గొంతెమ్మ కోరికలను కోరటం లేదన్నారు. ముఖ్యమంత్రి గత ఎన్నికలకు ముందుగా ఇచ్చిన వాగ్ధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా జీతాలు ఇచ్చి, అండగా ఉంటానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోమని ఐదు సంవత్సరాలుగా కోరుతురన్న ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. విధి లేని పరిస్థితుల్లోనే వారు ఉద్యమం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మానవతా దృక్పథంతో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కనిగిరి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె.షీరా, కె.పసన్న, పట్టణ నాయకులు సిహెచ్. శాంత కుమారి, పి.రత్నం, ఎస్‌కె. షమీలా, కె.రత్తమ్మ, షేక్ లాల్‌బీ, లీశమ్మ, వెంకటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

కనిగిరిలో నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

పాంప్లేట్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇలు, నాయకులు

7న ప్రజ్ఞా వికాసం పరీక్ష

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ కమిటీల అధ్వర్యంలో 2024 జనవరి 7న పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఏక వాక్య సమాధానాల రూపంలో జిల్లా స్థాయిలో ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ కావడి వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ప్రజ్ఞా వికాసం పరీక్షకు సంబంధించిన పాంప్లెట్స్‌ను ఎంఇఒలు కావడి వెంకటేశ్వర్లు, జింక వెంకటేశ్వర్లు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ పేర్ల నమోదు కోసం 7997176345 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్, గిద్దలూరు మండల కార్యదర్శి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న వికలాంగులు

వికలాంగుల ధర్నా

ప్రజాశక్తి-కొత్తపట్నం

తమ సమ్యలు పరిష్కరించాలని కోరుతూ పోలీస్ స్టేషన్ ఎదుట వికలాంగులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసిన స్థలాల నుంచి కొందరు ఆక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం గురించి అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. గత రెండు రోజుల క్రితం రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలో ఎస్ఐ సాంబశివరావు సోమవారం లోపు మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు నాచర్ల శివయ్య, కుమారి, శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మండలం వేములకోట ఇలాఖాలోని కంభం–మార్కాపురం ప్రధాన రహదారి ఆనుకున్న ఉన్న సర్వే నెంబరు 461/1ఎలో 0.50 సెంట్లు, సర్వే నెంబరు 461/2బిలో 0.50 సెంట్ల భూమి ఉంది. ఆ భూమి ఖరీదు రూ. కోటి వరకు ఉంటుంది. ఆ భూమిని ఇద్దరు వ్యక్తులు ఆక్రమించారని, దానికి సంబంధించి డి.పట్టాతో పాటు పాస్ పుస్తకాలు తీసుకున్నారు. దీనిపై విచారణ చేపట్టాలని వేములకోట గ్రామానికి చెందిన కర్రా నర్సిరెడ్డితో పాటు పలువురు మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు సోమవారం నిర్వహించిన స్పందనలో వినతిపత్రం అందజేశారు.

తప్పుల సవరణకు అవకాశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

2024 మార్చిలో నిర్వహిస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల పేర్లు, ఇతర వివరాల సవరణకు ఈనెల 20 వరకూ అవకాశం కల్పించినట్లు ఎంఇఒ సుబ్బారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సి బోర్డుకు సమర్పించిన విద్యార్థుల దరఖాస్తుల వివరాల్లో ఏవైనా తప్పులు నమోదై ఉంటే ప్రధానోపాధ్యాయులు వాటిని సరిచేసుకోవాలన్నారు. విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీల వివరాలను సరి చూసుకోవాలన్నారు.

428 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - బేస్తవారిపేట

మండల పరిధిలోని గంటాపురం గ్రామంలో డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి మరియు ఇతరవైద్యుల ఆధ్వర్యంలో 428 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం మందులు పంపిణీ చేశారు. 89 మందికి ఆపరేషన్ల అవసరమని నిర్ధారించారు. ఆపరేషన్ చేయించుకునే వారికీ ఉచిత వాహన సదుపాయం కల్పించనున్నట్లు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. గిద్దలూరులోని బ్రహ్మరెడ్డి ప్రజావైద్యశాలలో రూ.10 అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఉమ్మడి ప్రకాశం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రాస్ కంట్రీ అథ్లెటిక్ పోటీలు యర్రగొండపాలెంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో యర్రగొండపాలెం గురుకులం విద్యార్థి బి.చిన్న వాగ్య నాయక్ అండర్– 16 విభాగంలో 2కెలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ రాజు నాయక్ తెలిపారు. ఈ నెల 24న సామర్లకోటలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలలో చిన్న వాగ్య నాయక్ పాల్గొంటాడని రాజు నాయక్ తెలిపాడు.

ఘనంగా అయ్యప్ప పడిభజన

ప్రజాశక్తి-ఒంగోలు

మాజీమంత్రి, వైసిపి నాయకుడు శిద్దా రాఘవరావు నివాసంలో సోమవారం రాత్రి అయ్యప్పస్వామి, దుర్గా దేవి అఖండ పడి భజన నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు, టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు పూజలు నిర్వహించారు. తొలుత టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ చీమకుర్తిలోని శ్రీ హరిహర క్షేత్రం నుంచి శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలు,మంగళ వాయిద్యాలు,వేద మంత్రాల నడుమ శ్రీఅయ్యప్పస్వామి మూల విరాట్టును ఒంగోలుకు తీసుకొచ్చారు. పడి భజన అనంతరం సర్వ దీక్షా స్వాములకు, ?క్తులకు తీర్థప్రసాదాలు, భిక్ష ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులు, కలెక్టర్ దినేష్‌కుమార్, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, జ్యోతి గ్రానైట్ సిఒఒ శివరామ్, సరస్వతీ విద్యా సంస్థల చైర్మన్ రమణారెడ్డి, పోతుల సురేష్, ఒంగోలు నగర వర్తక,వాణిజ్య అసోసియేషన్ ప్రతినిధులు,గ్రానైట్ వ్యాపార ప్రముఖులు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, జెసిస్ ఇంటర్‌నేషనల్ ప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, డిటిసి సుశీల, ఎపిఎస్‌పి డిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ సత్య నారాయణ, వైసిపి నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న శిద్దా దంపతులు , కుటుంబ సభ్యులు

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేసిన దాతలు

దాతల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఎయిడెడ్ పాఠశాలల్లో దాతల సహకారం మరువలేనిదని ఎంఇఒ పి రాఘవరావు అన్నారు. నల్లమోతు రామానుజమ్మ, వెంకటసుబ్బారావు బాలికోన్నత పాఠశాల్లో జరిగిన బొ్రా ఈశ్వరమ్మ మెమోరియల్ స్కాలర్‌షిప్ అవార్డ్ బొ్రా బొల్లయ్య, సరస్వతి పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. సమావేశానికి హెచ్ఎం వి ఉదయకుమారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ప్రతినిధి పి త్రివేణి, పేరంట్స్ కమిటి చైర్మన్ కె మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపిపి కోటేశ్వరరావు

ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎటువంటి జబ్బుకైనా ఉచితంగా చికిత్స అందించేందుకు ప్రభుత్వం మెగా ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చిందని, ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు అన్నారు. మెగా ఆరోగ్యశ్రీ పథకాన్ని సిఎం వైఎస్ జగన్ సోమవారం ప్రారంభించిన సందర్భంగా ఆరోగ్యశ్రీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గుల్లపల్లి ఆర్‌బికెలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డిఎల్పిఒ తాతా శివశంకరరావు, సర్పంచ్ చెన్ను శివమ్మ, పంచాయతీ కార్యదర్శి ఈఊరి విజయబాబు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న టీచర్ గిరిజాకుమారి, నాగేశ్వరావు

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

దాతల ఔన్నత్యంతో చదువులో బాగా రాణించాలని ఎంఈఓ ఎంవి సుబ్బయ్య అన్నారు. మండలంలోని సర్వోదయ కాలనీ ఎంపీపీ వెస్ట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న సిహెచ్ గిరిజాకుమారి, నాగేశ్వరరావు దంపతులు విద్యార్థులకు దుప్పట్లు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. టీచర్‌గా పనిచేస్తూ చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. వందమంది విద్యార్థులకు దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి శివ పార్వతి పాల్గొన్నారు.

హనిమిరెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - అద్దంకి

వైసిపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం, సెమి క్రిస్మస్ వేడుకలు మంగళవారం జరుగుతాయని తెలిపారు. ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, పెద్దలు వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఎంపి నందిగం సురేష్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, చీరాల ఎంఎల్ఎ కరణం బలరామ కృష్ణమూర్తి, శాప్ నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణ చైతన్య, ఎఎంసి మాజీ ఛైర్మన్ వైవి భద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి పాల్గొంటారు.

పట్టపగలూ వెలుగుతున్న వీధిలైట్లు

ప్రజాశక్తి - ఇంకొల్లు

గ్రామంలో విద్యుత్ స్తంభాలకు అమర్చిన వీధిలైట్లు పట్ట పగలే వెలుగు తున్నాయి. ప్రతిరోజు సాయంత్రం 6గంటల సమయంలో వీధి లైట్లు వేసి మళ్లీ ఉదయం ఆరింటి కల్లా ఆర్పే బాధ్యత పంచాయితీ ఆధీనంలో ఉంటుంది. విద్యుత్తు బిల్లులు కూడా ప్రతినెలా పంచాయతీ నిధుల నుండే విద్యుత్ శాఖకు చెల్లించాల్సి ఉంది. విద్యుత్ బిల్లులు రెట్టింపుపై, విద్యుత్ కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లైట్లు పట్ట పగలే వెలగటం వల్ల అదనంగా పంచాయతీకి విద్యుత్ బిల్లులు చెల్లించవలసి వస్తుంది. మండలం కేంద్రమైన ఇంకొల్లులోని శివారు గ్రామాల్లో కాకుండా దాదాపు 19వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లోని లైట్లు నిత్యం వెలుగుతూ ఉంటాయి. అయితే వాటిని పగలకూడా అదుపు చేయకుండా వెలిగించడం వలన పంచాయతీకి పెద్ద ఎత్తున విద్యుత్ భారం పడనుంది. విలువైన విద్యుత్తు అదుపు లేకుండా పట్టపగలే వెలుగుతూ ఉండటంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అదుపు చేయాల్సిన అధికారులే ఇలా ప్రవర్తిస్తే ప్రజలు ఏమి చేయాలని, ఇప్పటికైనా స్పందించి పగలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పగలే వెలుగుతున్న వీధి దీపాలు

డాలర్ రౌండ్‌టేబుల్‌కు వరబాబు ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

జీవిత భీమా సంస్థలో ఏజెంట్‌గా చేరిన 8యేళ్ళలో 5సార్లు అమెరికాలో జరిగే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశాలకు ఎల్ఐసి ఏజెంటు జయం వరబాబు అర్హత సాధించారని బ్రాంచ్ మేనేజర్ జి గోపాల్ తెలిపారు. మేనేజర్ మాట్లాడుతూ ఎల్ఐసిలో తక్కువ కాలంలో వరుసగా 5సార్లు యూఎస్ఏలో జరిగే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి అర్హత సాధించడం బాపట్ల ఎల్ఐసి శాఖకే గర్వకారణమని అన్నారు. ఎంతో కృషి, ఓర్పు, పట్టుదలతో యూఎస్ఏలో డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరుకానున్న వరబాబును అభినందించారు. కార్యక్రమంలో ఎబీఎం సుమన్, డిఓ కౌండిన్య, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, రాఘవేంద్రరావు, బి సాంబయ్య, రాజేష్, గౌరీ శంకర్, ఎస్ శ్రీను, ఐ శ్రీను పాల్గొన్నారు.

డాలర్ రౌండ్ టేబుల్‌కు ఎంపికైన ఏజెంట్‌కు అభినందన

ప్రయాణికుల కోసం గిఫ్ట్ స్కీం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే పెదనందిపాడు ప్రయాణికుల కోసం బాపట్ల డిపో అధ్వర్యంలో గిఫ్ట్ స్కీం ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ టీ శ్రీనివాస రావు తెలిపారు. పెదనందిపాడు రూట్ బస్సుల్లో ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టామని అన్నారు. ఆ మార్గంలో తిరుగు నాలుగు బస్సుల్లో గిఫ్ట్ స్కీం తాలుకు గిఫ్ట్ బాక్స్ లు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు బస్సు దిగేటప్పుడు టికెట్ వెనుక చిరునామా, ఫోన్ నెంబరు రాసి ఆ గిఫ్ట్ బాక్సులో వేయాలని అన్నారు. అలా వేసిన టికెట్లను నెలకు రెండు సార్లు డ్రా తీసి విజేతలకు బహుమ తులు ఇస్తామని అన్నారు. డిసెంబర్ 1నుంచి 17వరకు, 17నుండి 31వరకు అందరి సమక్షంలో డ్రా తీస్తామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నా రు. డిసెంబర్ 1నుండి ప్రయాణించిన ప్రయాణికుల్లో కాకుమానుకు చెందిన ఎం రత్నకుమార్ ప్రధమ, 6వ మైలురాయికి చెందిన సీహెచ్ రాజ్యలక్ష్మి ద్వితీయ, బాపట్లకు చెందిన పీ వెంకాయమ్మ తృతీయ బహుమతి సాధించారని తెలిపారు. ప్రయాణికుల సోమవారం డ్రా తీసి విజేతలను ప్రకటించారు.

ప్రయాణికులచే లాటరీ డ్రా తీయిస్తున్న ఆర్టీసీ అధికారులు

నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి : దేవకుమార్

ప్రజాశక్తి - చీరాల

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు నైపుణ్యాభివృద్ధి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సవాళ్లు అనే అంశంపై జిల్లా స్థాయి సదస్సు స్థానిక ఎన్జీఒ భవనంలో సోమవారం నిర్వహించారు. డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉపాధి సాధించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపైన అవగాహన పెంచుకోవాలని అన్నారు. డిబిఆర్సి రాష్ట్రంలో పేద, దళిత, గిరిజన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. యువతకు టైలరింగ్, సేంద్రియ వ్యవసాయం తదితర విషయాలపైన విస్తృతంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి కృష్ణకిషోర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి కల్పనకు వివిధ రకాల పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా ఫిష్ ఆంధ్ర వంటి పథకాలు ఎలా వినియోగించుకోవాలో తెలిపారు. పరిశ్రమల శాఖ ప్రమోషన్ ఆఫీసర్ టి ఉమాశంకర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవ, ఉత్పత్తి రంగాల్లో రుణాలు ఇస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ ఎం హారిక మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, ఎలక్ట్రిషన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా చీరాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఈనెల 20నుంచి బ్యాచ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తిగలవారు 79814 43777 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. లేదా మహిళా డిగ్రి కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కోఆర్డినేటర్లు వి భగవాన్‌దాస్, పి వీరయ్య, ఎం శ్రీలత పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న దేవకుమార్

సిఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపిపి లలితకుమారి

పేదల కోసమే 'ఆరోగ్యశ్రీ'

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పేదల ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, దీని కారణంగానే రూ.5లక్షలుగా ఉన్న ఆరోగ్యశ్రీని రూ.25లక్షలకు పెంచారని ఎంపీపీ డిబి లలిత కుమారి తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంపై సిఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈఒపీఆర్డి ఊహారాణి, ఎఒ జలజ పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు మాజీ ఎంఎల్ఎ వెంకటసుబ్బయ్య నివాళి

టిడిపి నాయకులు దాసు మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అద్దేపల్లిలో టిడిపి నాయకులు తోకల దాసు గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న రేపల్లె మాజీ ఎంఎల్ఎ బొమ్మినేని వెంకటసుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తనుగుంట్ల సాయిబాబా అతని ఇంటికి వెళ్లారు. దాసు మృతికి సంతాపం తెలిపారు. టిడిపి గెలుపుకు విశేష కృషి చేశారని అన్నారు. మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు. వీరి వెంట మాజీ ఉపాధ్యక్షులు ఎడ్ల జయశీలరావు, కంభం సుధీర్, బాబురావు, అజయ్, నారాయణస్వామి ఉన్నారు.

ఆందోళన చేస్తున్న ఎస్ఎస్ఎ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

సమాన వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి - అద్దంకి

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ ఇవాలని కోరుతూ సమగ్ర శిక్షా అభయాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక గురకాయ పాలెంలోని ఎంఇఒ కార్యాలయంలో పుకార్డులతో నిరసన ప్రదర్శన సోమవారం చేశారు. ఈ సందర్భంగా జెఎసి ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు సిఎం 2019లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రతి ఒక్కటి అమలు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఆర్ పి రమేష్, జాషువ, శంకరరావు, పుణ్యవతి పాల్గొన్నారు.

టిడిపి సమావేశంలో నాతాని ఉమామహేశ్వరరావు

టిడిపి గెలుపునకు కృషి

ప్రజాశక్తి - చీరాల

టిడిపి గెలుపుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు అన్నారు. టిడిపి యువనేత లోకేష్ యువగళం పాద యాత్ర పూర్తి చేసుకొన్న సందర్భంగా సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో యువ నాయకులు గౌరీ అమర్నాథ్, కౌతరపు జనార్ధన్, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, సుబ్బలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై తక్షణ విచారణ

ఎస్పీ మలిక గర్గ్

ప్రజాశక్తి - ఒంగోలు

పోలీస్ స్పందనకు 120 పిర్యాదులు అందాయని ఎస్పి మలికగర్గ్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం పోలీస్ స్పందన కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల ఆమె స్వీకరించారు. పిర్యాదు దారులతో మాట్లాడి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొన్నారు. వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు

మీడియాతో మాట్లాడుతున్న ఎస్పి మలికగర్గ్

అధికారులను ఆదేశించారు. తన కుమారునికి, అల్లుడికి ఒంగోలులోని రిమ్స్ ఆస్పత్రిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తానని నమ్మబలికి పెద్ద దోర్నాల మండలంకు చెందిన బత్తుల రమణయ్య, ఒంగోలుకు చెందిన నూతలపాటి అనిల్ కుమార్ అనే వ్యక్తులు రూ.2లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా కట్టిన డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని పెద్ద దోర్నాల మండలంకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఇంస్టాన్ట్ పర్సనల్ లోన్ అని ఫోన్ కు వచ్చిన మెసేజ్ లోని లింకుని ఓపెన్ చేసి రూ.లక్షలోన్ కి అప్లై చేయగా మీకు లోన్ అప్రూవ్ అయిందని, మొదట ప్రాసెసింగ్ ఫీజు క్రింద కొంత, తర్వాత తదితర ఫీజులు కింద రూ.95,146ఫోన్ పే, పేటియం చేయించుకుని కట్టిన డబ్బులు, లోన్ అమౌంట్ అకౌంట్‌కు జమ అయ్యేందుకు ఇంకా కట్టాలని మోసం చేశారని హెూల్డ్ లో ఉన్న తమ అమౌంటు వచ్చేలా చేయమని టంగుటూరు మండలంకు చెందిన ఒక బాధితుడు ఫిర్యాదు. కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామిరెడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి శ్రీనివాసరావు, దిశ డిఎస్పీ శ్రీనివాసరావు, ఐసిసిఆర్ సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి శివరామకృష్ణ, స్పందన ఎస్పైలు పాల్గొన్నారు.

సముద్రంలో మునిగిపోతున్న వారిని కాపాడిన పోలీసులు

ప్రాణాలు రక్షించిన పోలీసులు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

సూర్యలంక సముద్ర తీరంలో ముగ్గురు విద్యార్థులు సముద్రంలో సోమవారం కొట్టుకు పోతుండగా ఆ ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు వెంటనే స్పందించి వారి ప్రాణాలను కాపాడినట్లు మెరైన్ సీఐ సుబ్బారావు తెలిపారు. గుంటూరుకు చెందిన ఓ కళాశాల విద్యార్థులు 10మంది సూర్యలంక సముద్రతీరానికి విహార యాత్రకు వచ్చారు. సముద్రంలో ఈదుతుండగా ఎం ధనుష్, బి శిరీష, ఎన్ సాకేత్ ప్రమాదవశాత్తు సుడిలో చిక్కుకొని మునిగిపోయారు. తోటి విద్యార్థులు పెద్దగా కేకలు వేయడంతో అక్కడే విధులలో ఉన్న ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు స్పందించి హుటాహుటిన సముద్రంలోకి దూకి ముగ్గురు విద్యార్థులను రక్షించారు. ఒడ్డుకు చేర్చి ప్రధమ చికిత్స చేశారు. ముగ్గురు విద్యార్థుల ప్రాణాలను రక్షించిన హెడ్ కానిస్టేబుల్ ఎం పోతురాజు, హెచ్‌జి నరసింహమూర్తి, మెరైన్ హెచ్‌జి వెంకట నారాయణ, గజ ఈతగాళ్ళు అజయ్, సురేష్, గోపి, రామకృష్ణను సీఐ అభినందించారు.

పెన్‌డౌన్ చేస్తున్న ఎస్ఎస్ఎ కాంట్రాక్టు ఉద్యోగులు

కొనసాగిన పెన్ డౌన్

ప్రజాశక్తి - పర్చూరు

ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెన్ డౌన్, మాస్ డౌన్ కార్యక్రమం రెండో రోజు కూడా కొనసాగిందని సిఆర్‌పి ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి, ఎపిఎస్ఎస్ఎఇఎఫ్ జెఎసి ఇన్‌ఛార్జి సాయి కుమార్ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. స్పందించకపోతే జిల్లా కార్యాలయాల్లో ఈనెల 20నుండి నిరవధిక సమ్మెకు దిగాల్సి వస్తుందని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్ కార్య క్రమానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తిలిపాయని అన్నారు.

పోలీస్ హెడ్ క్వార్టర్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఒంగోలు

పోలీసు హెడ్ క్వార్టర్లలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ మలికాగర్గ్ హాజరై సెమి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి, అందరికి క్రిస్మస్, న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కార్యాలయంలో ప్రతి ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజైన క్రిస్మస్ శాంతి, సంతోషాలకు ప్రేమ, త్యాగనిరతికి చిహ్నమని అన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు ఒకే సారి రావడం ప్రతి చోటా పండుగ వాతావరణం ఉంటుందని అన్నారు. ఈ ఏడాది మనం చేసిన తప్పులను గుర్తుకు చేసుకొని సవరించుకోవాలని అన్నారు. వచ్చే ఏడాది ఆ తప్పులు జరుగకుండా చూసుకోవాలన్నారు. చదువులో రాణించే విద్యార్థులు కూడా ఈ ఏడాది కంటే రానున్న ఏడాదిలో అత్యధిక మార్కులు సాధించేలా షెడ్యూల్ రూపొందించుకోవాలన్నారు. తాను ప్రతి ఏడాది కూడా గత స్మృతులను గుర్తుకు చేసుకొని, వచ్చే ఏడాదిలో వాటికి అనుగుణంగా విజయాన్ని అందుకుంటున్నట్లు తెలిపారు. పోలీస్

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎస్పి మలికాగర్గ్

అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, పూర్తి ఆరోగ్యవంతులయ్యేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎస్పీ స్వయంగా చిన్నారులు తయారు చేసిన పెయింట్, డ్రాయింగ్ గ్రీటింగ్ కార్డులను పరిశీలించి అభినందించి, బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్ఒ ఎఐ సులోచన, ఎస్‌బి డిఎస్‌పి మరియదాసు, ఎఆర్ డిఎస్‌పి వెంకటేశ్వరరావు, డిసిఆర్‌బి సిఐ భీమా నాయక్, ఐసిసిఆర్ సిఐ దుర్గాప్రసాద్, ఆర్ఐలు హరిబాబు, శ్రీహరిరెడ్డి, సీతారామరెడ్డి, శ్రీకాంత్, పాస్టర్ ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై సూచనలిస్తున్న కర్ర స్వరాజ్యలక్ష్మి

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల సమైక్య ఆధ్వర్యంలో ఈపాటికే లంక గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటల్లో ప్రకృతి వ్యవసాయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సమైక్య ఆఫీస్ బ్యానర్ అయిన కర్ర స్వరాజ్యలక్ష్మి, కార్యదర్శి జ్యోతి, సిసి రజినీ ప్రకృతి వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెలుకువలు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఒకే ఏడాది పొలంలో 20రకాల పంటలను ఏవిధంగా పండిస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎంప్టీ బాల, ఎపిఎం శివ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రసిద్ధ గాంచిన పంటలను సాగు చేసుకునేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈఎంటి మోడల్స్‌లో పరిశీలించిన అంశాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న బలరామకృష్ణమూర్తి

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని 31వ వార్డులో చిన్నపిల్లల పార్క్ అభివృద్ధి పనులను ఎంఎల్ఏ కరణం బలరామకృష్ణమూర్తి సోమవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని చెప్పారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మసీదు సెంటర్లో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ, రోడ్డు పనులను పరిశీలించారు. క్రిస్మస్ పండుగ నేపథ్యంలో చర్చికి వెళ్లే వాళ్లతోపాటు ప్రయాణికులకు ఇబ్బందులు ఉన్న దృష్ట్యా పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తక్షణం రోడ్డు పనులు పూర్తి చేసి రాకపోకలకు అవకాశం కల్పించాలని చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, కౌన్సిలర్ సల్లూరి అనిల్, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, జంగా ప్రేమ్ కుమార్, బొల్లాపల్లి అనిల్, మున్సిపల్ డిఇ ఐసయ్య, ఎఇలు కట్టా రవి, శైలేజ పాల్గొన్నారు.

ముగిసిన హేతువాద అధ్యయన తరగతులు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ఆవరణలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ఉద్యమం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు సమావేశానికి డాక్టర్ గుమ్మా వీరన్న అధ్యక్షత వహించారు. ఫిజికల్ రియలిజం అనే అంశంపై భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వానికి ఆది అంతాలు లేవన్నారు. విశ్వం నియమబద్ధం అన్నారు. విశ్వం నూతన నిర్మాన్ని పొంది నప్పుడల్లా నూతన లక్షణాలను వ్యక్తం చేస్తుందని అన్నారు. పదార్థం శక్తిగా, శక్తి పదార్థంగా మారుతుందన్నారు. విశ్వత్వం - పరిణామం -హేతువాదం అంశంపై భారత హేతువాద సంఘం వైస్ ఛైర్మన్ శ్రీనిపట్టతానం (కేరళ) మాట్లాడారు. మేడూరి సత్యనారాయణ రచన నా రచనలు గ్రంథాన్ని భారత హేతువాద సంఘ ట్రెజరర్ షేక్ బాబు ఆవిష్కరించారు. ఉత్సవాల్లో కరి హరిబాబు, నల్లమోతు రాధాకృష్ణ, కాకి రాజశేకర్, పెంట్యాల రాజా, కరణం రవీంద్రబాబు, అబ్రహాం లింకన్, రాజశేఖర్, తూమాటి హరిబాబు, లోహియా, కళ్యాణం చంద్రశేఖర్, జి పర్వతయ్య, రేజేటి వెంకేశ్వర్లు, హసం తార, గోరంట్ల శాంతారామ్, ఆసోది వెంకటేశ్వర రెడ్డి, అహ్మద్ బాషా పాల్గొన్నారు.

హేతువాది పుస్తకావిష్కరణ చేస్తున్న రాడికల్ ప్రతినిధులు

ఉచిత న్యాయ సలహా కేంద్రం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక రైల్వే గేటు వద్ద గల న్యాయవాది దీపాల శివప్రసాద్ ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శివప్రసాద్ కోరారు. లోకదాలత్ కేసులు, మానహ హక్కుల కమిషన్ ద్వారా అందే కేసులను తన వంతు సహకారంగా పేదలకు ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఫీజులు లేకుండా కేసుల్లో న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారు. ఆటో వర్కర్స్ యూనియన్‌కు ఉచితంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు.

లాయర్ శివప్రసాద్

అభయాంజనేయస్వామి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని ఈపురుపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వైభవంగా సోమవారం నిర్వహించారు. వాడరేవు ఆశ్రమ పీఠాధిపతి రామానందసరస్వతితో కలిసి ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పూజల్లో పాల్గొన్నారు. మాజీ ఎంఎల్ఎ, పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ విడిగా పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట గోలి వెంకటరావు, తిరువీదుల లక్ష్మయ్య, గట్టు సుబ్బారావు, గజ్జి వెంకటేశ్వర్లు, కాటూరి వెంకటేశ్వర్లు, జడ్పీటిసి సభ్యురాలు ఆకురాతి పద్మిని పాల్గొన్నారు.

నేడు పెన్షనర్స్ దినోత్సవం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కృష్ణనగర్‌లోని తగిరిశ వీరాంజనేయులు గృహం నందు జరిగే వేడుకల్లో విశ్రాంత ఉద్యోగులంతా హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై కృష్ణమూర్తి, కరి కమలేశ్వరరావు కోరారు. ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

బస్సు ఢీ కొనడంతో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - పర్చూరు

ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అడుసుమల్లి వద్ద చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కారుమంచి ప్రసాద్ (70) రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొంది. సమాచారం అందుకున్న ఎస్ఐ రవిశంకర్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలి

ఎస్ఇకి యుఈసిడబ్ల్యుయు వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేతలు కోరారు. ఈ మేరకు ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇకి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, నాయకులు జి.రమేష్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ నాయకులు జివి.రాగయ్య మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు నెల జీతం రూ.43,162కు పెంచాలని. కొత్త షిఫ్ట్ ఆపరేటర్లకు, వాచ్‌మెన్‌గా పనిచేస్తూ షిఫ్ట్ ఆపరేటర్లుగా పదోన్నతి పొందిన వారికి పాత షిఫ్ట్ ఆపరేటర్లతో సమానంగా జీతాలు పెంచాలని కోరారు. బిల్ కలెక్టర్లు, ఎస్‌పిఎంలు కార్మికులు, స్టోర్స్ ముఠా కార్మికులకు పీస్ రేటు పద్ధతిన కాకుండా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు, మీటర్ రీడర్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. డిబిటి కార్మికులకు ప్రమాదం సంభవిస్తే వైద్య సాయం, సెలవులు ఇవ్వాలన్నారు. సంస్థలో కారుణ్య నియామకాలు చేపట్టాలని, మహిళా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు ప్రత్యేక సెలవులు వర్తింపజేయాలన్నారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

శిక్షణ డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నం అందు బాటులోకి వచ్చిన తరువాత పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని శిక్షణ డీఎస్పీ షేక్ షహబాష్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వేమలకోటలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ షహబాష్ అహ్మద్ మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా ఫోన్‌కు ఓటిపి వస్తే తెలియని వ్యక్తులకు తెలపరాద న్నారు. గుర్తుతెలియని (ఫేక్ కాల్స్) నెంబర్ నుంచి ఫోన్ కాల్ వస్తే ఎవరూ లిఫ్ట్ చేయ వద్దన్నారు. ఫోన్ చేసేవారు బ్యాంకు సిబ్బంది మని ఏటీఎం బ్లాక్ అయిందని చెప్పి ఓటీపీ పంపి.. వాటిని పంపించాలని కోరతారన్నారు. వారు అడిగిన సమాచారం ఇస్తే బ్యాంకు ఖాతా లోని డబ్బులు దొంగిలిస్తారని తెలిపారు. అలా ఎవరైనా సైబర్ నేరాల్లో డబ్బు కోల్పోయినట్ల యితే 1930 నెంబర్‌కు కాల్ చేసి తెలపాల న్నారు. దొంగతనాలు, అపరిచిత వ్యక్తులు సంచరిస్తే స్థానిక పోలీసులకు గానీ, డయల్ 100కు గానీ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ డిఎస్పీ వెంట గ్రామీణ ఎస్సై వెంకటేశ్వర నాయక్, సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న శిక్షణ డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్

'స్పందన' అర్జీలను వేగంగా పరిష్కరించాలి

డీఆర్వో వెంకటరమణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు వేగంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని డి.ఆర్.సి. సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీల ద్వారా వేడుకున్నారు. అర్జీల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆయన సూచించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిర్దిష్ట గడువులోగా అర్జీలకు పరిష్కార మార్గం చూపాలన్నారు. భూముల సమస్యలపై అధికంగా అర్జీలు వస్తున్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మంచి సేవలు ప్రజలకు అందించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించరాదన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే ప్రజల సంతృప్తి స్థాయి మెరుగు పడుతుందన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డిఆర్ఒకు సమస్యలు వివరిస్తున్న అర్జీదారులు

'ఆరోగ్యశ్రీ' ద్వారా మెరుగైన వైద్యం

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని రూ.25 లక్షల వరకు ప్రభుత్వం పెంచడం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించవచ్చని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా రూ.25 లక్షల వరకు వైద్యం ఖర్చు పెంచుతూ, కొత్త ఫీచర్లతో రూపొందించిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రజలంతా తిలకించేలా గ్రామ, వార్డు సచివాలయాలలోనూ అధికారులు ఏర్పాట్లు చేశారు. వీక్షణ సమావేశం ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడారు. తదుపరి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున్ కలిసి జిల్లాలోని పేదలకు స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు.

వైఎస్సార్ ఆరోగ్య శ్రీ సేవలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆరోగ్య శ్రీ సేవలపై ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ప్రజల కొరకు ప్రభుత్వం ముద్రించిన స్మార్ట్ కార్డులను గడప గడపకు వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలు ఉన్నవారికి కూడా వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు వర్తిస్తుందన్నారు. కార్డు ద్వారా ఉచిత వైద్యం పరిమితిని రూ.25 లక్షల వరకు ప్రభుత్వం అందిస్తామన్నారు. ప్రజల సంక్షేమం కోసం జనవరి నుంచి ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాలను ప్రారంభిస్తామన్నారు. ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ రవి కిషోర్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డు అందజేస్తున్న కలెక్టర్, ఎస్పి

గడువు లోపు సమస్యలు పరిష్కరించాలి

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిర్దిష్ట గడువు లోపు స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు జిల్లా ఎస్పీకి వారి సమస్యలను స్వయంగా విన్నవించుకున్నారు. ఎస్పీ వారి సమస్యలు క్షుణంగా విని, ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

యువగళం పాదయాత్ర

ముగింపు సభకు తరలిరండి

ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని, ముగింపు సభ సరికొత్త రికార్డు సృష్టిస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. విజయనగరం జిల్లా పోలిపల్లిలో ఈ నెల 20న జరిగే ముగింపు సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనపై సమర శంఖం పూరించి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు, యువతను చైతన్యం చేసేందుకు యువగళం పాదయాత్ర చేపట్టారన్నారు. పాదయాత్రతో యువనేత కోట్లాది మంది ప్రజల మనస్సులను గెలుచుకున్నారన్నారు. గాజువాక యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేషను ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎమ్మెల్యే ఏలూరి తనయుడు దివ్యేష్ కలిశారు. ఈ సందర్భంగా యువనేత వెంట పాదయాత్రలో కలిసి అడుగులు వేశారు.

పేద, మధ్యతరగతి ప్రజలకు

'ఆరోగ్యశ్రీ'తో ఎంతో ఉపయోగం

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ' పథకంలో ఉచిత వైద్యం పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీలో అందించే వైద్య సహాయ ఖర్చును రూ.25 లక్షల వరకు పెంచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు ఎస్‌పి మలికాగర్గ్, అదనపు ఎస్‌పి కె.నాగేశ్వరరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత హాజరయ్యారు. అనంతరం జిల్లాలోని లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను కలెక్టర్, మేయర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు, బ్రోచర్ పంపిణీతో పాటు ప్రతి ఇంటిలో కనీసం ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయిస్తారన్నారు. జిల్లాలో సుమారు 5 లక్షల కుటుంబాలు ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్నాయని, వారందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ఇస్తామన్నారు. ఈ కార్డులో కుటుంబ యజమాని ఫొటోతో పాటు క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్‌ను లబ్ధిదారుల ఫోన్‌లో స్కాన్ చేస్తే ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలు, ప్రభుత్వం ద్వారా వారు పొందిన వైద్య సేవలు అందులో ఉంటాయన్నారు. 3,257 రకాల వ్యాధులు ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్నాయన్నారు. ఈ పథకంలో ఉచిత వైద్యంతో పాటు ఆసుపత్రిలో ఉండి ఉపాధి కోల్పోవటంతో ఇంటికి వచ్చిన తరువాత 'ఆరోగ్య ఆసరా'లో నెలకు 5 వేల రూపాయల నగదును ఇస్తున్నారన్నారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అనవసరంగా డబ్బును వృథా చేసుకోకుండా ప్రభుత్వం అందించే ఉచిత వైద్యాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జనవరి ఒకటవ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 ప్రారంభమవుతుందన్నారు. ఇందులో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతి గ్రామానికీ వెళ్లి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇస్తారన్నారు. అవసరమైన వారిని మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వ నెట్‌వర్క్ ఆసుపత్రులకు సిఫారస్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా పోలీసులు ఇంటింటికీ వెళ్లి దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ యాప్ వల్ల ఉపయోగం, ఎలా వాడాలి అనే విషయాలను వారికి వివరించాలన్నారు. కార్యక్రమంలో డి.ఎం. హెచ్. ఓ. రాజ్యలక్ష్మి, డి.సి.హెచ్.ఎస్. ఎస్.ఎన్. మూర్తి, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, సి.ఎస్.ఆర్.ఎం.ఓ. తిరుమలరావు, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.